
# అనుబంధపు పాఠాలు


## ఇమ్మానుయేలు: యెషయాలోని చర్చనీయాంశం 7-12

**7వ అధ్యాయంనుండి 12వ అధ్యాయం వరకు ఒకే ఒక అంశముగా కొనసాగుతుంది: ఇమ్మానుయేలు ద్వారా రక్షణ!**

| 7 | 8 | 9 | 10 | 11 | 12 |
|---|---|---|---|---|---|
| శిశువైన ఇమ్మానుయేలు గురించిన గురుతు సూచన యివ్వబడింది. | ఆరాము, ఇశ్రాయేలు పతనమవడం గురించి దేవుడు ప్రవచనాత్మకంగా తెల్పుచున్నాడు. | సమాధాన అధిపతి అనబడిన వ్యక్తిని దేవుడే వాగ్దానం చేస్తున్నాడు. | దేవుడు తీర్పు తీర్చే పనిముట్టుగా అష్షూరు పేర్కొన బడింది. | నీతి చిగురు గురించి ముందుగా తెల్పబడింది. ఒక శేషము చివరకు మిగులుతుంది. | దేవునికి స్తుతి చెల్లించుచూ ఒక గీతం పాడబడింది. |

**విభాగ రాజ్యము:**
**దాని రాజులు, ప్రవక్తలు, మరియు శత్రువులు (815–550 క్రీ.పూ.)**






### అష్షూరు రాజులు

1. ఆదాద-నిరారి III (810–783 క్రీ.పూ.)
2. షల్మనేసరు IV (783–773)
3. అష్షూరు-దాన్ III (773–755)
4. అష్షూరు-నిరారి V (755–745)
5. తిగ్లత్పిలేసెరు III (పులు) (745–727)
6. షల్మనేసరు V (727–722)
7. సర్గోను II (722–705)
8. సన్హెరీబు (705–681)

### ఇశ్రాయేలు రాజులు

1. యెహోయాహాజు (813–798 క్రీ.పూ.)
2. యోవాషు (798–782)
3. యరొబాము II (782–753)
4. జెకర్యా (753–752)
5. షల్లూము (752)
6. మెనహేము (752–742)
7. పెకహ్యా (742–740)
8. పెకహు (740–732)
9. హోషేయ (732–722)

### యూదా రాజులు

1. యోవాషు (835–796 క్రీ.పూ.)
2. అమజ్యా (796–767)
3. ఉజ్జియా, లేక అజర్యా (767–739)
4. యోతాము (739–732)[1]
5. ఆహాజు (732–715)
6. హిజ్కియా (715–686)


[1] క్రీ.పూ. 736లో ఆహాజు యోతామును తొలగించి 732లో యూదాను పరిపాలించెను. పండితులచే యివ్వబడిన ఈ తేదీలు వ్యత్యాసంగా ఉంటాయి.

# యెషయా 8 ఆరంభంలో చారిత్రిక దృశ్యం

ఇశ్రాయేలు మరియు ఆరాము (సిరియా) అష్షూరును వ్యతిరేకించి నిలిచినప్పుడు[1] యూదా రాజైన ఆహాజు (యోతాము) తండ్రి ఆ రాజులతో చేయి కలపడానికి నిరాకరించాడు. ఇశ్రాయేలు పెక అనే రాజుతో నడిపింపబడుతుంది, మరియు ఆరాము రెజీను అని రాజుతో నడిపించబడుతుంది. వీరిరువురు యెరూషలేము పైకి దండెత్తి రాజైన ఆహాజును తొలగించి, తమ కిష్టమైన పరిపాలకుణ్ణి సింహాసన మెక్కించాలని ఉద్దేశించారు (7:1–9). ఆ సమయంలో యూదా దక్షిణ సరిహద్దులను ఫిలిష్తీయులు ముట్టడిస్తున్నారు (2 దినవృత్తాంతములు 28:18), మరో ప్రక్కనుండి ఏదోమీయులు బెదిరిస్తున్నారు. అప్పటి పరిస్థితులు అలాగున్నాయి.

అలాంటి సందర్భంలో, యెషయా ఆహాజుకు యిలా సలహా యిచ్చాడు, “నీవు గనుక దేవుని మీద ఆధారపడియుండినట్టయితే, యూదాను వారు ఆక్రమించుకొనకుండా ఆ రెండు దేశాలను (ఇశ్రాయేలు మరి ఆరాము) దేవుడు అడ్డగిస్తాడు” (7:4–9). అయినప్పటికి యెషయా యొక్క సలహాను ఆహాజు పెడచెవిని బెట్టి అష్షూరు రాజుకు కప్పం చెల్లించడం. అతని ఉద్దేశమేమంటే అష్షూరు రాజు తిగ్లత్పిలెసెరు తన పక్షంగా అనగా యూదా పక్షంగా నిలిచి సహకరించగలడు అని (2 రాజులు 16:7, 8). ఈ క్రింద వివరించబడిన సంవత్సరముల పట్టిక గమనించినట్లయితే, అష్షూరువారు యూదా యొక్క శత్రు రాజ్యాలను త్రొక్కివేసినారు; కాని చివరకు యూదాను కూడ లొంగదీసుకున్నారు. ఒకవేళ ఆహాజు రాజే గనుక దేవుని మీద ఆధారపడి ఉండియున్నట్టయితే, అన్యశక్తులను అన్య రాజ్యాలపై ఆధారపడకుండయున్నట్ట యితే యూదా తప్పింపబడియుండెడిది!

ఈ క్రింద విషయాలు, దేవుడు ఈ రాజ్యాల భవిష్యత్తును గురించి చెప్పిన సంగతులకు అన్వయిస్తాయి. ఈ పటం మీద ఉన్న అక్షరాలు ఈ రాజ్యాలను గురించిన వివరాలను గుర్తించడానికి దోహదం చేస్తాయి.




**క్రీ.పూ. 735** ఇశ్రాయేలు మరియు ఆరాము (సిరియు) యూదాను దండెత్తింది (7:1–9).

**క్రీ.పూ. 734** తిగ్లత్పిలేసెరు III అష్షూరు రాజు ఫిలిష్తీయులను శిక్షించింది (A).

**క్రీ.పూ. 733** ఇశ్రాయేలు రాజైన పెక్ వధించబడినాడు, ఆ తర్వాత హోషేయా రాజైనాడు. అతడు మరుక్షణమే తిగ్లత్పిలేసెరుకు దాసోహమయ్యాడు. అష్షూరు వారు ఇశ్రాయేలీయులను ముట్టడించినప్పటికి (C) ఉత్తర ఇశ్రాయేలు సరిహద్దులు భద్రపర్చబడినవి (కాని క్రీ.పూ. 722లో కూలిపోయింది). అనేకులైన ఇశ్రాయేలు ప్రజలు అష్షూరుకు కొనిపోబడినారు.

**క్రీ.పూ. 732** తిగ్లత్పిలేసెరు దమస్కును పట్టుకున్నప్పుడు ఆరాము (B) కూలింది, ఏదోము (D) మరియు తీర పట్టణమైన ఎలాత అరామియుల హస్తాల్లో పడింది (2 రాజులు 16:6) గనుక కూలిపోయింది, పతనమైంది. రాజైన రెజీను మరణించాడు, అనేకులు అష్షూరుకు చెరకొని పోబడినాడు, దాంతో పాటు విస్తారమైన ధనరాసులు కూడ కొనిపోబడినవి. 8:3, 4లో చెప్పబడిన ప్రవచనం యిప్పుడు నెరవేరింది.

**క్రీ.పూ. 722** ఇశ్రాయేలు కేంద్ర పట్టణమయిన సమరయ పట్టణాన్ని అష్షూరు వాడైన (సార్గన్ II) పట్టుకున్నాడు. అనేక మందిని అష్షూరుకు చెరగొనిపోయాడు. 7:14-17లో చెప్పబడిన ప్రవచనం నెరవేరింది. (మరొక ప్రవచనం క్రీస్తు జన్మించిన తర్వాత నెరవేర్పుకు వచ్చింది.)

**క్రీ.పూ. c. 700** యూదాలోని యెరూషలేము ముట్టడించే యుద్ధంలో అష్షూరు విఫలమైంది. అష్షూరు పాళెంలోని 1,85,000 మంది సన్హెరీబు మనుష్యులు దేవుని ఉగ్రతకు చచ్చారు, దేవుని హస్తం వారిని కూల్చివేసింది (10:16-19; చూడు 37:36-38; 2 రాజులు 19:35-37 చూడు).

**క్రీ.పూ. 612** ఆహా! 10:24-27లో ప్రవచింపబడిన రీతిగా బబులోను శక్తివల్ల అష్షూరు కూలిపోయింది!

దేవుడు ఆహాజు రాజుకు అభయమిచ్చిన రీతిగా, “భద్రము సుమీ, నిమ్మళించుము, వారి కోపాగ్నికి జడియకుము, నీ గుండె అవియ నీయకుము” (యెషయా 7:4). మనము కూడ ఆయనయందు నమ్మిక యుంచుదము!

---

సూచన

[1]ఆహాజు తన తండ్రియైన యోతామును క్రీ.పూ. 736లో గద్దెదించాడు. అయితే క్రీ.పూ. 732లో యేకైక రాజైయ్యాడు.

| దేశాలపై దేవుని తీర్పు<br>ప్రవచనాత్మక ప్రాముఖ్య విభాగాలు | | | | | |
|---|---|---|---|---|---|
| | **ఆమోసు[1] (1-2:3)** | **యెషయా (13-23)** | **యిర్మీయా (46-51)** | **యెహెజ్కేలు (24-32)** | **యితరులు** |
| బబులోను | | 13:1-14:23; 21:1-10 | 50; 51 | | హబ. 2:6-17 |
| అష్షూరు (నీనెవె) | | 14:24-27 | | | నహూము; జెఫ. 2:13-15 |
| ఫిలిష్తీయ | 1:6-8 | 14:29-32 | 47 | 25:15-17 | జెఫ. 2:4-6 |
| మోయాబు | 2:1-3 | 15; 16 | 48 | 25:8-11 | జెఫ. 2:8, 9 |
| దమస్కు | 1:3-5 | 17:1-3 | 49:23-27[2] | | |
| ఐతియోపియా | | 18; 20 | | | జెఫ. 2:12 |
| ఐగుప్తు | | 19; 20 | 46:1-26 | 29:1-32:21 | |
| ఎదోము[3] | 1:11, 12 | 21:11, 12 | 49:7-22 | 25:12-14 | ఓబద్యా |
| అరేబియా[4] | | 21:13-15 | | | |
| తూరు | 1:9, 10 | 23 | | 26-28 | |
| అమ్మోను | 1:13-15 | | 49:1-6 | 25:1-7 | జెఫ. 2:8, 9 |

సూచనలు

[1]పై చార్టులో పేర్కొన బడిన గ్రంథాలు ఎడమ నుండి కుడికి ఆయా కాలక్రమంలో జాబితాగా ఏర్పరచబడింది. [2]యిర్మీయా 49వ అధ్యాయంలో ప్రవచనం కొనసాగుచున్నది పేర్లతో సహా కేదారు (28-33 వచనాలు) మరియు ఏలాము (34-39 వచనాలు). [3]ఎదోము అనబడింది కూడా ఒక ప్రవచనాంశముగావున్నది యెషయా 34:5-7లో KJVలో దేశము అంటే, "దూమా" మరియు "ఇదుమియా" అని పిలువబడింది (సెప్టుజెంట్). [4]కొన్ని పేర్లు పెద్ద ప్రాముఖ్యమైన పట్టణాలుగా ప్రతిపాదించబడినవి ఉదా: తూరు (ఇది పొనీషియన్ పట్టణం - రాష్ట్రము), దమస్కు (ఆరాముకు రాజధాని), మరియు నీనెవె (అష్షూరుకు రాజధాని). అరేబియా అనేది ఒక సంయుక్తమైన దేశం కాకపోయినా అది అనేక తెగలకు నిలయమైన ఎడారి ప్రాంతం.